అనుదినం జనస్మరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
సోమవారం 15 మే 2023







జేపీఎస్‌ల సమ్మె విరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

బంగారు తెలంగాణ రాష్ట్ర ఆశయ సాధనలో భాగంగా సీఎం కేసీఆర్ సష్టించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం ప్రొబిషన్ పిరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తయినందున తమను రెగ్యులర్ చేయాలని16 రోజులు శాంతియుత నిరవధిక సమ్మె కొనసాగించారు. జేపీఎస్ లు విధుల్లో చేరాలని, లేదంటే విధుల నుంచి తొలగించి కొత్తవారిని తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే.రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లకు సానుకూలంగా స్పందిస్తూ సమ్మె విరమించుకొని ప్రభుత్వ విధానాలకు కట్టుబడి ఉంటామని మాట ఇస్తూ తమ న్యాయమైన డిమాండ్లను అతి త్వరగా నెరవేరస్తారని ఆశతో ఇన్ని రోజులు కొనసాగించిన ఈ సమ్మెను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ మానస పుత్రులుగా ఏకమై వీరంచినట్లుగా మండలంలోని అన్ని గ్రామాల జేపీఎస్,ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు చెప్పారు.



మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం భూమి పూజ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మున్నూరు కాపు నిత్య అన్న దాన సత్రంకు భూమి పూజ ఆదివారం నిర్వహించారు. బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులం అందరం ఈ ట్రస్ట్ బోర్డ్ లో శాశ్వత సభ్యతం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వయసులో చిన్న వాళ్ళు అయిన ఇలాంటి పవిత్ర పుణ్య క్షేత్రంలో ట్రస్ట్ ఏర్పాటు చేయటం అభినంద నీయమన్నారు. ఆపదలో ఉన్నవారికి తాము భరోసా ఇవ్వడం జరిగిందని అన్నారు. తన వంతు ఆర్థిక సహాయం అందించానని అన్నారు. భవిష్యత్తులో భవన నిర్మాణానికి సహాయ సహకారాలు ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర యువత అధ్యక్షులు బండి సంజీవ్, మున్నూరు కాపు సంఘం నాయకులు మంథని రైతు బంధు సమితి అధ్యక్షుడు ఆకుల కిరణ్ ,మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారంమార్కెట్ కమిటీ చైర్పర్సన్ మమత మనోహర్, మహదేవ పూర్ పిఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మంథని నియోజక వర్గం మహిళ ఇన్‌చార్జి కేధారి గీత , కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, బి ఆర్ ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఒడేటి స్వప్న , కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌లు పద్మ, దేవేందర్, సమ్మయ్య, శ్యామ్ సుందర్, పార్టీ కటారం సబ్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్,పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, మున్నూరు కాపు సంఘం మహాదేవ పూర్ మండల అధ్యక్షులు సాగర్ల రాజు, పలిమేల మండల అధ్యక్షులు పెరక చంద్రమోహన్, పార్టీ నియోజక వర్గం యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్ పాల్గొన్నారు.

గీతా కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్ర గిరిజన స్త్రీ - శిశు సంక్షేమ శాఖల సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-గణపురం

గీతా కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కంట మహేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులవత్తులవారు దర్జాగా బతుకుతున్నారన్నారు. పనిలో చేయూతనివ్వడమే కాకుండా మతిచెందిన వారి కుటుంబాలకు అర్థిక సాయం అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తుంది కేసీఆర్ ప్రభుత్వం. అన్నారు. రైతులు అన్నా, కులవత్తులు అన్నా కేసీఆర్‌కు ఎంతో అభిమానమనం. అన్నారు. మైలారం గ్రామ అభివద్ధికి సిడిఎఫ్ నిధుల నుండి 10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కంఠమహేశ్వర ఆలయం వరకు త్వరలోనే రోడ్డు మంజూరు చేస్తానన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గౌడ సంక్షేమం, ఆర్థికా భివద్ధి కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో రైతుబీమా తరహాలోనే గీతకార్మికుల బీమాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారుసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందన్నారుకల్లు దుకాణాలకు లైసెన్స్ బకాయిల రద్దు, నీరా పాలసీ, నీరా కేఫ్ ఏర్పాటు, వైన్స్‌ల్లో గౌడలకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు

చిరుధాన్యాలను అధికంగా ఉపయోగించాలి

గణపురం మండలం, చెల్పూరు గ్రామంలో 15 లక్షలతో నిర్మించిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఆదివారం రాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కలెక్టర్ భవిష్ మిశ్రా ప్రారంభించారు. ముందుగా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌లను పరిశీలించారు. యూనిట్లను ఉపయోగించి తయారుచేసిన ఆహార పదార్థాలను రుచి చూసి సిబ్బందిని అభినందించారన్నారు. పూర్వీకులు ఎక్కువ చిరుధాన్యాలను పండించేవారని, ఇప్పుడు మళ్లీ ఆరోగ్యం కోసం చిరు ధాన్యాలను అధికంగా ఉపయోస్తున్నాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్ వాడిలా ద్వారా గర్భిణీ లకు పాలు, గుడ్లు పోషక ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. పోషక ఆహారలోపం అధిగమించే విదంగా ఇప్పుడు 2 వేల రూపాయలతో కెసిఆర్ న్యూట్రీషన్ కిట్లను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో కేసీఆర్ న్యూట్రిక్ కిట్ అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మిల్లెట్స్ ద్వారా ఒక పూట భోజనం అందేస్తే వారు మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు



చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్ల తల్లిదండ్రులకు భారం కాకూడదని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. మథర్స్ డే సందర్భంగా జిల్లాలో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దివాకర., జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీహర్షిని, సర్పంచ్ మధుసూదన్ రావు, డి ఆర్ డి ఓ పురుషోత్తం, మండల సమైక్య అధ్యక్షురాలు కౌసల్య, సీపీఓ శ్యాముల్ తదితరులు పాల్గొన్నారు.

గండ్ర సత్యనారాయణరావు పూజలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం కనుల పండువగా కొన సాగింది. ఆదివారం టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ. శ్రీ రేణుకా ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి వార్ల అనుగ్రహంతో గ్రామంలోని ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం నిర్వహణ కమిటీ ప్రతినిధులు జీఎస్సార్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, జోడు ప్రదీప్, పబ్బ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



మండల్ విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

ఓబీసీ రిజర్వేషన్ పితామహుడు మండల్

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట

నవతెలంగాణ - కాటారం

ఓబిసి రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ అని పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ కేంద్రంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16న బిందెశ్వర ప్రసాద్ మండల్ విగ్రహాన్ని ఆవి ష్కరించలనట్లు పేర్కొన్నారు. విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన పోస్టర్ ను కాటారం మండల కేంద్రంలో ఆదివారం టిఆర్ఎస్ నాయకులతో కలసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పుట్ట మధు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, కాటారం ఎంపీటీసీ 2 తోట జనార్ధన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, కాటారం సబ్ డివిజన్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, డబ్బేట రాజేష్, దెబ్బట సామి, జాడి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

చేనేత రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఏలుబాక సుజాత



నవతెలంగాణ- కాటారం

జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కేంద్రానికి చెందిన ఏలుబాక సుజాత ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు అవ్వరు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, మండల కమిటీల ద్వారా చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి జాతీయ రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో సమస్యలను పరిష్కరించి చేనేత సంఘం బలోపేతానికి కషి చేయాలని కోరారు. జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందించలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ఏలు బాకా సుజాత ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు

మొక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలం లో కోపరేటివ్ సొసైటీ ద్వారా, మక్కల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, కేశవాపూర్, దామెర గ్రామాలలో, ఎంపీపీ మేకల స్వప్న ,సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్‌తో కలిసి ప్రారంభించినారు. మక్కలు పండించిన రైతులు నష్టపోకుండా ,ఉండాలని రాష్ట్రప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా గ్రామాల్లో, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి క్వింటాకు రూ.1962 చొప్పున తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేషగిరి, దామెర ఎంపీటీసీ రజిని వెంకన్న, ఆదం ,డైరెక్టర్ రాజి రెడ్డి, ముప్పు మహేందర్, కాగితాల శీను, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి , కోఆప్షన్స్ సభ్యులు కమురుద్దీన్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రవీందర్ రెడ్డి, నాయకులు రాజమౌళి, సాతుర్ వెంకన్న, అశోక్ , రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -మహాముత్తారం



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం ఆధ్వర్యం లో మీనజీపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను చైర్మన్ సోమ శాంత కుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించి, మద్దతు ధర పొందాలనిఅన్నారు.దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగమల్ల దుర్గయ్య, రవిందర్,సతీష్ సిబ్బంది శ్రీనివాస్, హమాళిలు మరియు రైతులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం ధర్మ గ్రంధాన్ని పంపిణీ చేయాలి

నవతెలంగాణ -మహాముత్తారం



భారత రాజ్యాంగం ధర్మ గ్రంధాన్ని ప్రతి పౌరునికి ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేయాలని మండల ప్రచార కమిటీ చెన్నూరి నరసింహ అన్నారు. శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మహ ముత్తారం మండల కేంద్రంలోని పార్టీ మండల ప్రచార కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలను అందజేశారన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే దశల వారీగా భారీ ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో కల్లూరి సడవలి మహారాజ్, మహేష్ మహారాజ్, రాజు మహారాజ్, శాంతి మహారాజ్, కిసాన్ నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణకు బాటలు

సిఎస్ఆర్ ప్రాజెక్టు కింద రూ.8 కోట్లతో అభివృద్ధి : మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్రంలో బంగారు తెలంగాణకు బాటలు పడుతున్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 19 గ్రామాలు పరిధిలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 8 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి పర్యటించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు సిఎస్ఆర్ నిధుల ద్వారా సమగ్ర గ్రామీణ అభివద్ధి కింద చేపట్టిన కార్యక్రమాలు కమలాపూర్ లో ప్రారంభించారు. కమలాపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలో రూ.66 లక్షలతో నిర్మించిన సఖీ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. సఖీ సెంటర్ ద్వారా జిల్లాలో అందుతున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి లో రూ.25 లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన అంబులెన్స్ సర్వీసును ప్రారంభించి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దీని పూర్తి స్థాయిలో వినియోగించాలని మంత్రి సూచించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రం లోని 33 జిల్లాల కేంద్రంలో సఖీ సెంటర్ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.60 లక్షలకు అదనంగా మరో రూ.6లక్షలు కలెక్టర్ నిధులను కేటాయించి అద్భుతమైన సఖి కేంద్ర భవనాన్ని నిర్మించారని ప్రశంసించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు గత సంవత్సరం కోటి రూపాయలతో పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటు చేశారని, ప్రస్తుత సంవత్సరం మరో ఏడు కోట్ల ఖర్చు చేస్తూ సమగ్ర గ్రామీణ అభివద్ధి కింద 19 గ్రామాల్లో అభివద్ధి చేస్తున్నారని, సీఎస్ఆర్ కింద భూపాల్ పల్లి జిల్లాలో కార్యక్రమాలు చేపట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వరాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగా సంక్షేమం అభివృద్ధి ఎజెండాగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, మహిళలకు గర్భం సమయంలో పౌష్టికాహారం అందించేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఇకపై పిల్లలకు మహిళలకు బాలింతలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసం ఆరోగ్య లక్ష్మి పథకం కేసీఆర్ న్యూట్రిషన్ కి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్ అందిస్తుందని తెలిపారు.ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్ పదవ తరగతి పరీక్షలలో ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, జిల్లాలోని 49 ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం 5వ స్థానంలో నిలిచారని, ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం 10వ తరగతి విద్యార్థులకు ఉదయం రాగిజావతో అల్పాహారం అందించామని తెలిపారు.ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి సర్కారు బడిలో ఉదయం పిల్లలకు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర గ్రామీణ అభివద్ధి కార్యక్రమం కింద భూపాలపల్లి జిల్లాలో 19 గ్రామాలలో వివిధ కార్యక్రమాలు చేపట్టామని, నీటి లభ్యతను పెంచడం , మొక్కల పెంపకం పచ్చదన పెంపకం, విద్యాభివద్ధి సమగ్ర వ్యవసాయ విధానం మొదలైన లక్ష్యాలతో పలు కరాక్రమాలను అమలు చేశామని తెలిపారు.3 సంవత్సరాల పాటు సమగ్ర గ్రామీణ అభివద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, 2022-23 సంవత్సరంలో దీని కింద 19 గ్రామాల పరిధిలో 152 సోలార్ వీధి దీపాలు, 300 మత్స్యకారులకు ఫిషింగ్ కిట్, 12 చేపల బోట్, 32 ఈత చెట్ల ఎక్కే యూనిట్ల, 83, 333 చేపపిల్లలు, 6 స్మార్ట్ డిజిటల్ క్లాసులు, 9 మినీ లైబ్రరీలు, 9 పాఠశాలల్లో టాయిలెట్ బ్లాక్, 9 పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం ఇతర వసతుల కల్పన, 330 హెూం గార్డెన్ ఏర్పాటు, 19 రైతుల క్లబ్ ఏర్పాటు, 248 సాయిల్ హెల్త్ కార్డుల జారీ, 7 పాడే పరిశ్రమ శిక్షణ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. వచ్చే 2 సంవత్సరాల కాలంలో సమగ్ర గ్రామీణ అభివద్ధి పథకం కింద 7 కోట్ల వ్యయం వివిధ కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. కమలపూర్ జెడ్ పి హెచ్ యెస్ పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని అఖిలాండేశ్వరి పదవ తరగతి పరీక్షలో 9.5 మార్కులతో ఉత్తీర్ణత సాదించినందుకుగాను మంత్రి ఎంఎల్ఏ కలెక్టర్‌లు సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, అదనపు కలెక్టర్ దివాకర జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి ముఖ్య ప్రణాళిక అధికారి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



డిస్మిస్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఐఎన్‌టియుసి నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలో విధుల నుండి డిస్మిస్ అయిన 46 మంది సింగరేణి కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ కారణాల వల్ల, అనారోగ్య కారణాల వల్ల విధులకు సరిగా హాజరు కాక సంవత్సరంలో 100 మస్టర్లు చేయలేకపోయిన 46 మంది కార్మికులను యాజమాన్యం నిర్దాక్షిణ్యంగా విధుల నుండి డిస్మిస్ చేయడం అమానుష చర్యని మండిపడ్డారు. డిస్మిస్ అయిన కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో వారి కుటుంబాలను పోషించుకోవడంలో రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తప్పు తెలుసుకొని మా ఉద్యోగాలు మాకు ఇస్తే మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకుంటామని అధికారుల చుట్టూ, జీఎం కార్యాలయం చుట్టూ, ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాల చుట్టూ తిరుగుతున్నా కనీసం ఒక్కరు కూడా కనికరం చూపట్లేదని అన్నారు. డిస్మిస్ కార్మికులు తమ దష్టికి తెచ్చారని వారికి న్యాయం జరిగే వరకూ ఐఎన్టియుసి పోరాడుతుందని అభయమిచ్చారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు డిస్మిస్ కార్మికులు అరిగోస పడుతుంటే ఆదుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం, వారిని విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యంపై ఒత్తిడి చేయకపోవడం వారికి కార్మికుల పట్ల ఉన్న ప్రేమ అర్థం చేసుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అధికార ప్రభుత్వంలో ఉన్నప్పటికీ కార్మిక సమస్యలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. డిస్మిస్ కార్మికులు తమ ఉద్యోగాలు తమకి ఇప్పించాలని జీఎం కార్యాలయం, అధికారులు, డైరెక్టర్ల వద్దకు పదే పదే పోయిన వారు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. డిస్మిస్ కార్మికుల బతుకులు దుర్భరంగా మారిన నేపథ్యంలో వారిని యాజమాన్యం, గెలిచిన సంఘాలు పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్నారని వారికి రేపు జరగరానిది ఏమైనా జరిగితే సహించేది లేదని వారికి న్యాయం జరిగే వరకూ ఐఎన్టియుసి పోరాడుతూనే ఉంటుందని అన్నారు. రేపు జరగబోయే సింగరేణి ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడం తధ్యమని దానికి ఉదాహరణ కర్ణాటక ఎన్నికల ఫలితమేనని అన్నారు. ప్రభుత్వం పట్ల, గెలిచిన కార్మిక సంఘాల పట్ల ప్రజలు, కార్మికులు ఈసడించుకుంటున్నారని, వారికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ప్రజలు, కార్మికులు అదును చూసి క్రరు కాల్చి వాత పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కష్ణ, రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు

నవతెలంగాణ - నడికూడ



పరకాల పీఎస్ పరిధిలోని ప్రధాన రహదారులలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ఏరియాలలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని సీపీ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం పరకాల సీఐ కిషన్, సెక్టార్ ఎస్సైలు ప్రశాంత్ బాబు, హరికృష్ణ, శివ కృష్ణ నివారణ చర్యలు చేపట్టారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు అయిన నడికూడ మండలంలోని కౌకొండ, క్రాస్ రోడ్, ధర్మారం విలేజ్, వేల్లంపల్లి రోడ్డు పక్కన ఉన్న పొదలను అలాగే అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను ముందస్తుగా నరికించి శుభ్రం చేయించారు.

నేటి ప్రజావాణి రద్దు

ఇన్‌చార్జి అదనపు కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

నేడు సోమవారం జీ డబ్ల్యూ ఎంసీ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూ ఎంసీ ఇన్‌చార్జి అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కు రాకూడదని కోరారు.

మండలంలో డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ పర్యటన

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలో డాక్టర్ అజ్మీర్ ప్రహ్లాద్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ ములుగు అసెంబ్లీ నియోజ కవర్గం అభ్యర్థిగా పేర్కొంటున్న మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ కుమారుడు డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. మండలం లోని అమత్ తండా గ్రామంలో నూతన దంపతులు దిలీప్ కుమార్ స్వరూపల వివాహానికి హాజరై ఆశీర్వదించారు. డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ పర్యటన వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి ప్రజలతో కలిసి తాజా విషయాలను చర్చించుకున్నారు.

దగ్ధమైన పంటను బీఆర్ఎస్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన కోట సాంబశివ రెడ్డి కి చెందిన వరి పంట ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ షాక్ సర్క్యూట్ తో దగ్ధం కాగా పంట పొలాన్ని బిఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి బాదం ప్రవీణ్ పరిశీలించారు.అనంతరం రైతు కోట సాంబ శివ రెడ్డి ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఏఓ,తహసిల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి పంట నష్టం కింద సాయం అందించాలని కోరారు. తక్షణం వ్యవసాయ అధి కారులు దగ్ధమైన పంటను పరిశీలించి రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జి కోగిల మహేష్, ములుగు మండల మైనారిటీ విభాగం అధ్యక్షుడు రాజా హుస్సేన్, రైతులు సమ్మి రెడ్డి,నారాయణ రెడ్డి,రమణా రెడ్డి, గూడేపు కర్నాకర్ రెడ్డి,శ్రీశైలం పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రాకేష్


నవతెలంగాణ - ములుగు



డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రాకేష్ తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం సాయి కిరణ్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రాకేష్ హాజరై మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు తీవ్రంగా కొడుతున్నాయని డిగ్రీ పరీక్షలు వాయిదా వేయగానే అన్నారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలలో ఫ్యాన్లు సౌకర్యం కూడా లేదని అన్నారు. ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. విద్యార్థులను దష్టిలో పెట్టుకొని డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందుల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, రమేష్, రవితేజ ,బాలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో హెల్త్ మేళ

నవతెలంగాణ- తాడ్వాయి



కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్సాపూర్(పిఏ) హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో ఆయుష్మాన్ భారత్, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్యమేళ కార్యక్రమం నిర్వహించారు. రుతుచక్ర పరిశుభ్రత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఎంయల్ హెచ్ పి (హెచ్ డబ్ల్యు సి) వైద్యులు డాక్టర్ ఎండి అస్పియా, డాక్టర్ రవళి లు అవగాహన కల్పించారు. అనంతరం సానిటరీ నాప్కిన్స్, ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మేళాను ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ ఎం యల్ హెచ్ పి వైద్యులు డాక్టర్ సాయి చంద్, ఏఎన్ఎంలు చంద్రకళ, రాజేశ్వరి, ఆశాలు, వెల్నెస్ సెంటర్ల వైద్య సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలి

సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్

నవతెలంగాణ -తాడ్వాయి

గొల్ల కురుమలకు నగదు పథకాన్ని అమలు చేయాలని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ మండల అధ్యక్షులు చింతల మహిపాల్ అధ్యక్షతన యాదవ సోదరుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోరే రవి యాదవ్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండవ విడుత గొర్రెల పంపిణీ పథకం అమలు కు గొర్రెలకు బదులు దానికి సరిపడు నగదు ను అందించాలని కోరే రవి యాదవ్ కోరారు. గతంలో ఇచ్చిన గొర్రెల పథకం చాలా అవకతవకలతో అమలు జరిగిందని, అధికారులు మధ్యవర్తుల ప్రమేయంతో లబ్దిదారులు చాలా నష్టపోయారని అన్నారు. పర్సంటేజీలు తీసుకొని నాసి రకం గొర్రెల అందించి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం గొల్ల కురుమలకు మేలు చేయాలనే ఆలోచన ఉంటే ప్రతి గొల్ల కురుమ లబ్ది దారునికి గొర్రెలకు బదులుగా నగదు పథకాన్ని అందించి సహకారం చేయాలని రవి యాదవ్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ఓదెలు యాదవ్, చింతల నరేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రావణ్ కుమార్ యాదవ్, రఘుపతి అశోక్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ..

గండ్ర సత్యనారాయణ రావు పూజలు

నవతెలంగాణ టేకుమట్ల

మండలంలోని కుందనపల్లి గ్రామంలో జరుగుతున్న మాలక్ష్మి భూలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ఆదివారం టిపిసిసి సభ్యుడు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావుకు గ్రామ ప్రజలు, బొడ్రాయి కార్యక్రమానిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి భూలక్ష్మి బొడ్రాయి అమ్మవార్ల అనుగ్రహంతో గ్రామంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా మహాలక్ష్మి భూలక్ష్మి తప్పనిసరిగా ప్రతిష్టాపించుకోవాలని అన్నారు. మనమందరం సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ ప్రజలందరూ కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పొన్నం సాంబయ్య,దాసారపు సదానందం, మాడుగుల వీరేశం, టైగర్ రమణ, పొన్నం తిరుపతి,ఆరేపల్లి తిరుపతి, పురుషోత్తం, శంకర్, సాంబమూర్తి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ట్రస్టు ఆధ్వర్యంలో మహాఅన్నదానం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినేపల్లి మల్లారంలోని నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్టు చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి-వెంకట రమణ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులకు హనుమాన్ భక్తులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ట్రస్టు సభ్యులు నాగిరెడ్డి, కష్టారెడ్డి, కటుకూరు సాంబశివరావు, గాలి వేణు, శేషయ్య, పాడి ఈశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డిలు పాల్గొన్నారు.



ఆలయానికి ఫ్యాన్ల బహుకరణ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం హనుమాన్ ఆలయానికి ఫ్యాన్లు బహూకరించినట్లు బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యులు కారం నిఖిల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆలయానికి చేరుకుని ధర్మకర్తలైన ఎల్లంకి సంపత్ రావు, మూర్తి, గొస్కుల హరీష్, ఇప్పలపల్లి రమేష్, అర్చకునికి అందజేసినట్లు తెలిపారు. ఆలయానికి విశ్రాంతి కొరకు వచ్చే సందర్శకుల సౌకర్యార్థం ఒక సీలింగ్ ఫ్యాను, గుడిలో పూజలు నిర్వహించే అర్చకుని సౌకర్యార్థం ఒక పెడస్టల్ ఫ్యాను అందజేసినట్లు వైద్యుడు నిఖిల్ తెలిపారు.



బాధిత కుటుంబానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం నారాయణగిరి పల్లె గ్రామానికి చెందిన అరేపల్లి తిరుపతి శనివారం మోటారు సైకిల్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూన్న ఆయనను జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆదివారం పరామర్శించారు. వెల్తుర్ల పల్లి క్రాస్ వద్ద తిరుపతి మోటార్ సైకిల్ ప్రమాదానికి గురై గాయాలతో హన్మ కొండ లోని ఏకశిల (మాక్స్ కేర్) హాస్పటల్ లో చికిత్స పొందుతుండగ ఈ రోజు హాస్పిటల్లో ఆయనను కలిసి పరామర్శించి అయన కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చారు.అనంతరం తిరుపతి అరోగ్య పరిస్తితి గురించి కుటుంబ సభ్యులకు వివరించి ఎలాంటి ఆందోళన పడవద్దనీ, పూర్తి ఆరోగ్యంతో ఉన్నాడని ధైర్యం చెప్పి 5వేల రూపాయల సహాయం చేసినారు.ఈ కార్యక్రమంలో అలిమియా,బాషా బోయిన పొశాలు,లియకత్ అలి తదితరులు పాల్గొన్నారు.

మక్కల కొనుగోలులో కొర్రీలు

ప్రభుత్వ నిబంధనలతో రైతులకు ఇక్కట్లు
ఎకరాకు 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు
ఆన్లైన్లో నమోదు అయితేనే టోకెన్ల పంపిణీ
కొనుగోలు కేంద్రం వద్ద పేరుకుపోతున్న మక్కల బస్తాలు
ప్రారంభించని తూకాలు



నవతెలంగాణ - శాయంపేట

రైతులు ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పంటలు సాగు చేయగా, పండించిన పంటను విక్రయించడం మరొక ఎత్తు అవుతుంది. రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంట క్వింటాల్కు రూ. 1962 మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రకట నలు చేస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం మక్కల కొనుగోలు నియమ నిబం ధనల పేరుతో నిర్వాహకులు కొర్రీలు పెడుతున్నారు. దీంతో పంట విక్ర యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శాయంపేట మండల పరిధి గ్రామాలలో యాసంగి సీజన్లో మొక్కజొన్న 5,704 ఎకరాల విస్తీర్ణం సాగు అయ్యింది. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలతో 1550 ఎకరాలు పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి గుర్తిం చి ప్రభుత్వానికి నివేదిక పంపించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి పిఎసిఎస్ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలో మొక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఎకరాకు 26 క్వింటాళ్ల మొక్క జొన్న మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నియమ నిబంధనలు జారీ చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఎకరాకు 40 క్వింటాలకు పైగా మొక్కజొన్న పంట దిగుబడి అవుతుందని, కొనుగోలు కేంద్రంలో కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తే, మిగతా పంట ప్రైవేట్ వ్యాపారస్తులకు క్వింటాలకు రూ. 1500 నుండి 1700 లోపే విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వ్యవసాయ విస్తరణ అధికారులు యాసంగి సీజన్లో క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టకుండా రైతు వేదికలో పంట నమోదు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల మొక్కజొన్న పండించిన రైతుల పేర్లు కూడా ఆన్లైన్లో నమోదు కాకపోవడంతో పంట విక్రయించడానికి టోకెన్లు జారీ చేయలేని పరిస్థితి నెలకొంది. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్లు జారీ చేసిన కూడా పిఎసిఎస్ సిబ్బంది ఆన్లైన్లో పంట నమోదు వివరాలు చూశాకే గన్ని సంచులు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలతో పండించిన మొక్క జొన్న పంటను ఎలా విక్రయించాలని రైతులు ఆందోళనలో కొట్టుమిట్టా డుతున్నారు.

సెలవుల్లో వ్యవసాయ అధికారులు


మండలంలో గట్లకానిపర్తి, శాయంపేట, ప్రగతిసింగారం, పెద్దకోడ పాక గ్రామాలను క్లస్టర్ లుగా ఏర్పాటు చేసి ఆయా క్లస్టర్లకు ఒక్కొక్క ఏఈఓ ను నియమించారు. పెద్దకొడపాక క్లస్టర్ ఏఈఓ శివకుమార్ గత రెండు నెలల నుండి సెలవు పై వెళ్లడం, ఆ క్లస్టర్ లోనే అత్యధికంగా పంట సాగు అవడంతో టోకెన్ల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యవసాయ అధికారి కూడా గత 20 రోజుల నుండి సెలవు పై వెళ్లడంతో ఎవ్వరికి సమస్యను చెప్పుకోవాలో తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రారంభించని కొనుగోళ్లు

మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 8న మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. దీంతో రైతులు మొక్కజొన్న పంటను విక్రయించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోకి తీసుకువచ్చి పెద్ద మొత్తంలో నిల్వలు చేశారు. ఇప్పటివరకు నిర్వాహకులు తూకం మొదలు పెట్టకపోవడంతో బస్తాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుంది. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితిలో టార్పాలిన్ కవర్లు కప్పుకొని పంటను కాపాడుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మక్కలు తడిసి రంగు మారడం, ఫంగస్ రావడంతో మార్క్ఫెడ్ అధికారులు పరిశీలించాకే కొనుగోలు చేయాలని నిర్వాహకులు వేచి చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పంట మొత్తం కొనుగోలు చేయాలి

రైతులు యాసంగి సీజన్లో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలి. ఎకరాకు 26 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేయాలనే నిబంధనను తొలగించాలి. రంగు మారిన మక్కలను కొనుగోలు చేయాలి. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికలో కూర్చుని పంట నమోదు వివరాలు ఆన్లైన్లో నమోదు చేశారు. ఆన్లైన్ సర్వే కాకుండా రైతు పండించిన మక్కలన్నిటిని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి.



-దూదిపాల బుచ్చిరెడ్డి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

కాంగ్రెస్‌లో కన్నడ జోష్ !



గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు

నవతెలంగాణ-ఆత్మకూర్

కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడంతో తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహం ఉప్పొంగింది. రాబోయే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ ఏడాది చివర్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక సీన్ రిపీట్ అవుతుందని ఆ పార్టీ వర్గాల్లో ధీమా వ్యక్తం అవుతుంది. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ శ్రేణులు ఉప్పొంగిన ఉత్సాహంతో నిర్వహించిన విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ జెండాను చేతపట్టి రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.చౌళ్లపల్లి గ్రామంలో విజయోత్సవం సందర్భంగా సర్పంచ్ కంచ రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కృషి ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిందని, సోనియమ్మ ఇచ్చిన రాష్ట్రాన్ని కేసీఆర్ వల్ల కాటిగా మార్చారని తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నాగయ్యపల్లి గ్రామంలో అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు గుండాల క్రాంతి, గ్రామ అధ్యక్షుడు నేరెళ్ల రమణారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అమ్మ లాంటిదని కాంగ్రెస్ పార్టీ హయంలో ఇందిరమ్మ ఇళ్లు ,ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు కల్పించిందని అన్నారు. అక్కపేట గ్రామంలో పార్టీ అధ్యక్షులు ముద్దం కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య వార్డు సభ్యులు,పెద్దబోయిన రవి,రాంబాబు నాయకులతో, అగ్రంపహాడ్ గ్రామంలో మండల నాయకులు బోరిగం స్వామి,గ్రామ అధ్యక్షులు మాదాసి ఏలియా, యువకులు,లింగమడుగుపల్లి గ్రామంలో అధ్యక్షులు ప్రసాద్,గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.గూడెప్పాడ్ గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రజనీకర్ రెడ్డి,ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి,పెంచికలపేట గ్రామంలో లింగయ్య, మండల నాయకులు ప్రసాద్, నీరుకుళ్ళ గ్రామంలో అధ్యక్షులు కిన్నెర చందు గ్రామ నాయకులతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. వార్డు సభ్యులు సిలువేరు ప్రసంగి,బిక్షపతి, నరేష, పవన్, రఘు నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల సంబురాలు

నవతెలంగాణ-సుబేదారి



హన్మకొండ, వరంగల్ సీపీఎస్ ఉద్యోగులు కర్ణాటక ఉద్యోగులకు శుభాకంక్షాలు తెలివి స్వీట్స్ పంచుకొన్నామని టీఎస్ సీపీఎస్ఇయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్ణాటకలోని ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇప్పుడు గెలిచిన ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, మొదటి ప్రాధాన్యతగా ఉన్నందున పాత పెన్షన్ అమలు చేస్తామని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్, చత్తీస్ఘడ్, హిమాచల్ ప్రదేశ్ నందు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల అభిమానాన్ని పొంది, కర్ణాటకలో కూడా ఉద్యోగుల సహకారంతో అఖండ విజయాన్ని సొంతం చేస్కోవడం జరిగింది. రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ ను అమలు చేసి ఉద్యోగుల యొక్క మన్ననలు పొందాలని తెలంగాణ ఉద్యోగులు కోరుకుంటున్నారని అన్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికల ఫలితాల్లో పాత పెన్షన్ అమలు హామీతో కాంగ్రెస్ గెలవడం పట్ల ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ, తెలంగాణ సీపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్గౌడ్ హర్షం ప్రకటించారు. ఆ రాష్ట్రంలో ఓపీఎస్ అమలు చేయడం ద్వారా సామాజిక భద్రత చేకూరుతుందని తెలిపారు. పాత పెన్షన్ అమలు చేస్తామంటూ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పార్టీ గెలవడమనేది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల్లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ కొత్త విధానం పై ఉన్న వ్యతిరేకత మరో సారి నిరూపిత మైందని పేర్కొన్నారు. ఓపీఎస్ పునరు ద్ధరణ చేయకపోతే ఏ ప్రభుత్వమైనా ఇంటిదారి పట్టాల్సిందేనని పునరుద్ఘాటించారు. తెలంగాణలో కూడా పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నామని అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్ కుమార్యాదవ్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దుచేసి తదుపరి రాష్ట్రం తెలంగాణ కావాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు షైక్ అఫ్జల్, డా.కె. వెంకటస్వామి, నున్న నర్సమ్మ జిల్లా డిపార్ట్మెంట్ ఫోరమ్ బాద్యులు తాటికొండ శ్రీనివాస్, అక్బర్, గద్దల ప్రేమలత, అడ్లూరి సరళ రాణి, బొల్లం రాజు, శాగంటి మధు పాల్గొన్నారు.

16న టిడిపి వరంగల్ పార్లమెంట్ మినీ మహానాడు

రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఏమ్మెల్యే బండి పుల్లయ్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ఈ నెల 16 తేదిన వరంగల్ ములుగు రోడ్ దగ్గర్లో సునీల్ గార్డెన్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి తెలుగు వారి ఆత్మగౌరవ సభ (మినీ మహానాడు)ను పార్లమెంట్ లోని నాయకులు, కార్యకర్తలు స్వతహాగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రాష్ట్రస్థాయి వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ నగరంలో ఓ ప్రయివేటు హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ వెండితెర ఇలవేల్పు, ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మా గౌరవాన్ని దేశానికి చాటి చెప్పున మహనీయుడు అని అన్నారు. తెలంగాణాలో పేదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని పటేల్ పట్వారీ వ్యవస్థ ను రూపు మాపి బడుగుబలహీన వర్గాల ను చైతన్యపరిచి రాజ్యాధికారం కట్టబెట్టారని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివద్ధి పథంలో నడిపిన నాయకుడు అని అన్నారు. తెలంగాణాకు,హైద్రాబాద్ కు ఆయన చేసిన అభివద్ధి ని ఎవ్వరూ కాదనలేదని సత్యం అని తెలిపారు. సైబరాబాద్ సిటీ ని తయారు చేసిన నాయకులు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ యండి.రహీం మాట్లాడతు తెలంగాణ ప్రజల గుండెల్లో తెలుగుదేశం ఉందని తెలుగు జాతి చరిత్ర ఉన్నంతవరకు తెలుగుదేశం ఉంటుందని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని అన్నారు. ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ బిజెపి లు విస్మరించి ప్రజలను మోసం చేశాయన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బాబా ఖాదర్ అలీ వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ యం.డి రహీమ్, వర్ధన్నపేట కో ఆర్డినేటర్ చాడా మరియు, రాష్ట్ర నాయకులు గట్టు ప్రసాద్ బాబు, అర్వపల్లి విద్యాసాగర్ రావు, నాగవెళ్ళి సురేష్, జి యల్, శ్రీధర్, చిలువెరు రవీందర్, చంద్రబాబు యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు చేన్నోజు రఘుబాబు, నాయకులు హరిధాస్యం సురేష్, కొంగర ప్రభాకర్, బతిని ఎల్లయ్య గౌడ్, పిట్టల శ్రీనివాస్ తదితరులున్నారు.



ఉపాధి హామీ పనులకు కూలీల కొరత లేకుండా చూడాలి

నవతెలంగాణ-దామెర

మండలంలో వ్యవసాయ పనులు జోరుగా జరుగుచుండడంతో చేసిన పనులకు సరియైన సమయంలో వేతనాలు రాకపోవడంతో చాలామంది ఉపాధిహామీ పనులకు దూరంగా ఉంటున్నారు. ఉపాధి హామీ పనులు లక్ష్యానికి అనుగుణంగా పనులు జరగకపోవడంతో జిల్లా కలెక్టర్ ద్వారా ఉపాధి హామీ పనులకు కూలీల కొరత లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. దీంతో ఏపీవో శారద ఊరుగొండ గ్రామాలలో ఆదివారం పర్యటించి ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేసినచో రోజుకు రూపాయిలు 272 వేతనం వస్తుందని వివరించారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉండడంతో ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు పనులు చేసుకోవాలని సూచించారు. సోమవారం నుండి పెద్ద గ్రామాలలో 200 పైగా చిన్న గ్రామంలో 100కు పైగా ఉపాధి హామీ కూలీలు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



కవితకు డాక్టరేట్..

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కాకతీయ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవిత కు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి డాక్టరెట్ ప్రకటించారు, డాక్టర్ మనిగడప కవిత ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్ అఫ్ ది తెలంగాణా గవర్నమెంట్ ఫర్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎ స్టడీ అనే అంశం, విభాగ విశ్రాంత ఆచార్యులు వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణ లో పూర్తీ చేసారు. ఎల్కతుర్తి గ్రామం, హనంకొండ జిల్లా కు చెందినా డాక్టర్ మునిగడప కవితను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.



శరవేగంగా మిషన్ భగీరథ పైప్లైన్ పనులు

నవతెలంగాణ - శాయంపేట

వరంగల్ జిల్లాలోని గీసుకొండ, సంగెం మండలాల ప్రాంతంలో నిర్మిస్తున్న మెగా టెక్స్టైల్ పార్క్ ప్రాంత వాసులకు శుద్ధమైన త్రాగునీరు అందించడానికి మిషన్ భగీరథ పైప్లైన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు శిఖంలో ఇంటెక్ వెల్ నిర్మాణం పనులు జరుగుతుండగా, అక్కడి నుండి టెక్స్టైల్ పార్క్ వరకు పైప్ లైన్ పనులను సంబంధిత కాంట్రాక్టర్ వేగవంతంగా చేపడుతుండడం ఆదివారం నవ తెలంగాణ క్లిక్ మనిపించింది.



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

కాళీ బూడిదవుతున్న పంట పొలాలు..

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ తీగలు లూజుగా ఉండి గాలి వచ్చినప్పుడు ,ఒకదానికొకటి రాపిడి వలన వీర నారాయణపూర్ గ్రామ ములోని మండ వీరస్వామి ఎకరం పొలం కాలిపోవడంతో పాటు దగ్గు తిరుపతిరావు, పుల్లూరి రవీంద్రా రావులకు చెందిన కొంత మేర వరి పొలం అక్కడే పోసుకున్న రైతుల వరికుప్పలు కూడా కాలిపోయాయి. ఆస్తి నష్టం అంచనా విలువ సుమారుగా రెండు లక్షల వరకు నష్టం వాటిల్లింది తెలిపారు. వెంటనే విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ వైర్లను సరిచేయాలని ఆస్తి నష్టం తోపాటు ప్రాణ నష్టం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నందున అధికారులు మేల్కొని ఆస్తి నష్టం పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈరోజు జరిగిన ఆస్తి నష్టం వెంటనే చెల్లించాలని రైతుల డిమాండ్ చేశారు.





సిఐ,ఎస్ఐ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ భక్తాంజనేయ స్వామి జయంతి వేడుకలను ఆదివారం ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ సూర్యనారాయణ శర్మ మణిశర్మ రామ్మూర్తి శర్మలు ఘనంగా నిర్వహించారు. ఎటునాగారం సిఐ మండల రాజు ఎస్సై రమేష్ లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రం నుండి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వంగమూరి హర్షవర్ధన్, గౌతమ్ లు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అన్నదానానికి ఏర్పాట్లు చేశారు. క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన కొంతమంది యువకులు అన్నదానంలో పాల్గొని సహాయ సహకారాలు అందించారు సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్, వరంగల్
సోమవారం 15.05.2023

వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని తీర్మాలాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గుడి మల్లారెడ్డి కూతురు, బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి రవిగౌడ్ కూతురు వివాహానికి ఆదివారం హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచులు సూదులు దేవేందర్, గజవెల్లి అనంత ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డాక్టర్ సీతారాం

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని బంజర తండా గ్రామ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్‌ను డాక్టర్ సీతారాం నాయక్(కార్డియాలజిస్ట్) ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని అన్నారు. క్రీడాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, దైనందిన జీవితంలో మానసిక, శారీరక వ్యాయామానికి క్రీడలు తోడ్పడతాయని సూచించారు.ఈకార్యక్రమంలో రవి కుమార్, రవి నాయక్, శ్రీను నాయక్, నాగేంద్ర చారి, రమేష్ నాయక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో వెంకటాపురం విద్యార్థి

ఆర్థిక సాయం అందజేసిన మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గదాగాని పుష్పరాజు-సంధ్య దంపతుల కుమారుడు శివతేజ ఇటీవల జరిగిన జిల్లాస్థాయి జాతీయ స్థాయి జూనియర్ లెవెల్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి,గోల్డ్ మెడల్ సాధించాడు. గతంలో హన్మకొండ,ఖమ్మం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న శివతేజ అంతర్జాతీయ స్థాయిలో ఎంపికై థాయిలాండ్ వెళ్లడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో మంత్రి దయాకర్ రావు 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ యాదగిరి, పుష్ప రాజ్, మహేందర్ పాల్గొన్నారు.

సీఎం కప్ ప్రోటీలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపు నిచ్చారు. సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ విషయమై ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది. సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్నదని, సచివాలయం ప్రారంభం రోజునే మొట్ట మొదటి ఫైలు సీఎం కప్ క్రీడలపైనే సంతకం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ క్రీడలలో భాగంగా మండల స్థాయిలో ఈ నెల 15 నుంచి 17 వరకు మండల కేంద్రాల్లోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో ఈ పోటీలను నిర్వహించాలని ఆదేశించారు. మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బృందాలను జిల్లా స్థాయికి పంపించాస్తారన్నారు. క్రీడా నైపుణ్య స్ఫూర్తి టీమ్ స్పిరిట్ ఉండేలాగా ఆడేవారిని ఎంపికచేసి పైస్థాయి పోటీలకు పంపించాలని తెలిపారు. కన్వీనర్‌గా జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపిపి రేఖ, తహశీల్దార్ పూల్ సింగ్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, ఎస్సై శ్రావణ్ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వహణ ఇంచార్జీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, రమేష్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తండాలలో పోలీసుల కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని రాములు తండా, ఎర్రగుంట తండా చిర్రకుంట తండాలలో గూడూరు సీఐ యాసిన్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ దాడుల్లో నల్ల బెల్లం 50 కేజీలు, పట్టిక ఐదు కేజీలు, 40 లీటర్ల గుడుంబా, పలు మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని 1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. వాహనాలు తనిఖీలు చేయగా 22 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో,ఒక ఫోర్ వీలర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ యాసిన్ మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా కాచినా, విక్రయించినా శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ దాడుల్లో గూడూరు ఎస్సై రాణా ప్రతాప్, దిలీప్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

తునికాకు కూలీకి గాయాలు

నవతెలంగాణ-కొత్తగూడ



తునికాకు కోసం వెళ్లిన మహిళ గాయాల పాలైన సంఘటన మండలంలోని రేణ్యా తండ గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని రేణ్యా తండకు చెందిన అజ్మీరా బన్నీ భర్త పీర్య ఎప్పటిలాగే శనివారం రోజున అటవీ ప్రాంతంలోకి గ్రామస్తులతో కలిసి తునికాకు సేకరణకు వెళ్లింది. ఈ క్రమంలో కాలుజారి కింద పడడంతో కాలు విరిగింది. కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స కేంద్రానికి తీసుకొని వెళ్లి తాత్కాలిక కట్టు కట్టించారు. గాయాలపాలైన తునీకాకు కూలీకి నష్ట పరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శంకరయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆజంజాహి మిల్లు కార్మికుల ఇంటి స్థలాల కోసం పోరాడిన స్వర్గీయ ఈగశంకరయ్య కుటుంబాన్ని ఆదివారం ఆజంజాహి మిల్లు యూ నియన్ నాయకులు పరామర్శించారు. యూనియన్ నాయకులు ఇనుముల శ్రీనివాస్, ఆకుల మురళి, నాగపూరి వెంకటేశ్వర్లు, గద్దల సంజీవ, గద్దల శ్యామ్, కొమ్ము సందీప్, కృష్ణంరాజులు ఆది వారం కాశీబుగ్గలోని శంకరయ్య ఇంట్లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శంకరయ్య మరణం బాధాకరమని, మిల్లు కార్మికుల ఇంటి స్థలాల కోసం ఆయన 18 సంవత్సరాలు పోరాడారని గుర్తు చేశారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అభినందనీయం

మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీష్ పై అవగాహన కల్పించేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ నిర్వహించడం అభినందనీయమని మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మండలంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ అందిస్తున్న టీఎస్ యుటిఎఫ్ సంఘం కార్యకర్తలకు, నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఇలాంటి స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణలు ఉపయోగపడతాయని తెలిపారు. తన వంతు సహకారంగా విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, తరగతుల నిర్వాహకులు షాగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మినీ గూడ్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల రాణి రుద్రమ దేవి మినీ గూడ్స్ యూనియన్ నూతన కమిటీని కేసముద్రంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ నూతన అధ్యక్షుడిగా బండి సంతోష్, కార్యదర్శిగా కొమ్ము నరేష్, కోశాధికారిగా కొడారి సాగర్, ఉపాధ్యక్షునిగా అజ్మీరా రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాకూబ్, కాసు సాయి, కిషన్, రాంబాబు, నరేష్, శ్రీను, అజిత్, రఘు, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపుకు కృషి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, ఈ నెల 17న నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి హెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్లోని క్యాంపు కార్యాలయంలో కేంద్ర జలశక్తి అభియాన్ సభ్యుల పర్యటన, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో కేంద్ర జలశక్తి మిషన్ సభ్యుల పర్యటన ఉన్నందున జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు చేపట్టిన చర్యల గురించి వారికి వివరించాలని తెలిపారు. వాటర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, చెక్ డ్యామ్‌లు, చెరువుల, కుంటల మరమ్మత్తుల వివరాలు వ్యవసాయ శాఖ, అటవీశాఖ, ఆర్టికల్చర్, ఇరిగేషన్, భూగర్భ జలవనరుల శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జలవనరుల సంరక్షణ, భూగర్భ జిల్లాల పెంపు ఆవశ్యకతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాల గురించి ప్రజలకు ఎలా అమలు అందుకున్న సౌకర్యాలపై వారికి తెలియజేయాలని ఆయన కోరారు. ఈనెల 17న ఉదయం 11 నుండి 1.30 వరకు నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఒక్కో సెంటర్‌కు ఒక ప్రత్యేక అధికారి నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, జిల్లా వ్యాప్తంగా 1698 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు, ప్రభుత్వ సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, ఆర్డీవో మనసూరి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్ కుమార్, పాలిసెట్ కో-ఆర్డినేటర్ నరసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి లత, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్ని మభ్యపెడితే ఫలితం అనుభవించక తప్పదు

నవతెలంగాణ-బయ్యారం



ప్రజల్ని మభ్యపెడితే ఫలితం అనుభవించక తప్పదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరు మధు అన్నారు. ఆదివారం స్థానిక వేజేళ్ళ సైదులు రావు భవనంలో వెంకన్న అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారం పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీటితో అనుసంధానం చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీలు నేటికీ నెరవేరులేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని రోళ్ళపాడు వద్ద బయ్యారం పెద్ద చెరువుకు మషి వాగు ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు తయారైనట్లు కేసీఆర్ రోళ్ళపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలు అయినను కార్యరూపం దాల్చకుంట కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటికీ మొన్న గత మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బయ్యారం పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా అనుసంధానం చేస్తే రిజర్వాయర్ల ఏర్పడుతుందని, దీనిద్వారా బయ్యారం, గార్ల, డోర్నకల్, ఖమ్మం జిల్లా ప్రజానీకానికి తాగు, సాగునీరు ఏర్పాట్లు జరుగుతాయని, తెలియపరచిన సందర్భంలో ఈ ప్రాంత ప్రజానీకాం మొత్తం అర్థధ్వనాల మీద స్వాగతం పలికారు. అయినను ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని, ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసే సందర్భంలో పాలకులు అలసత్యం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. జిల్లా గిరిజన ప్రాంతం ఎక్కువగా ఉన్నందున ఇక్కడ ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు పరచాల్సిన బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉందని తెలిపారు. ఆయనను ఈ జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటు సభ్యులు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆంగోతి బిందు, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఇచ్చిన హామీలను అమలు పరచాల్సిన బాధ్యత ఉందని లేని యెడల ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచని యెడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఆనందరావు, నిడికొండ చంటి, వల్లాల వెంకన్న, యాకూబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి భవన్ ముట్టడిస్తాం

వీవోఏల సమ్మె పట్ల స్పందించకపోతే...

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-బయ్యారం



గత 28 రోజులుగా తీవ్రమైన ఎండల్లో నిరవధిక సమ్మె చేస్తున్న ఐకెపి వీవోఏల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనియెడల ప్రగతి భవన్ ముట్టడిస్తామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఐకెపి వీవోఏల సమ్మె శిబిరాన్ని ఆయన సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తూ మహిళలను ఆర్థికంగా చైతన్య పరుస్తున్న వీవోఏలపేదరికం పోగొట్టే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం, సెర్ప్ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మె విచ్ఛిన్నానికి కొందరు పాల్పడుతున్నారని సమ్మె విరమించామని గొప్పలు చెప్పుకునే వారు సమ్మె విరమించి ఏమి సాధించారో బహిరంగంగా తెలియపరచాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీని కనీస వేతనం 26 వేలు ఉండాలని, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన పీఆర్సీలో కనీస వేతనం 19వేలుగా ప్రకటించిందని వివరించారు. కార్మికులకు నష్టం చేసే చర్యలను సీఐటీయూ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించాబడుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని డిమాండ్లను పరిష్కరించాలని లేని యెడల సమ్మె ఉధృతానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని, కలెక్టరేట్ల ముట్టడికి, ఛలో హైదరాబాద్, ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఐకేపీ వీవోఏ యూనియన్ జిల్లా కన్వీనర్ చింతా మౌనిక, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, విఓఏ యూనియన్ మండల అధ్యక్షురాలు ఆకుల వసంత, నాయకులు శ్రీనివాస్, లలిత, సుజాత, శ్రీదేవి, మహేశ్వరి, ఆరిఫా, భారతి, ఉపేంద్ర, నరేష్, సునీత, మంజుల, పద్మ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలను కాపాడుకునే జిమ్మదారి నాదే

తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

నవతెలంగాణ-వరంగల్



నేతన్నలను కాపాడుకునే జిమ్మేదారి తనదే అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కొత్తవాడ పద్మశాలి కమ్యునిటీ హాల్‌లో మాజీ కార్పొరేటర్,డివిజన్ ఇంచార్జ్ యేలుగం లీలావతి-సత్యనారాయణ అధ్యక్షతన చేనేత సంఘాల అధ్యక్షులు,కార్మికులతో చేనేత ఉత్పత్తులపై, ఇప్పటికే అందిన ఆర్డర్స్ తదుపరి వచ్చే పీపీ ఆడర్స్ పై, కార్మికుల సంక్షేమం, ప్రభుత్వం ద్వారా కార్మికులు పొందే లబ్ధి,లేబర్ కార్డు అందించడంపై చర్చ సమావేశానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికా రులు, కార్మికులతో కూలంకషంగా చర్చించారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి వర్తించే అన్ని రకాల పథకాలు చేనేత కార్మికులకు అందే విషయంపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు.కార్మికులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా అందించే డబ్బులను ఏ మేరకు కార్మికులకు అందుతున్నాయని, చేనేత బీమా ప్రతి కార్మికులకు అందే విధంగా చర్యలుచేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. చేనేత కార్మికులుగా నమోదు కానీ వారి లెక్కలు తీసి వెంటనే నమోదు చేయాలని సూచించారు .పైన తెలిపిన అంశాలపై జూన్ మొదటి వారంలో మళ్లీ సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఆ అంశాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అసెంబ్లీలో నేతన్నల కోసం తాను మాట్లాడడం జరిగిందని, సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ నేతన్నలకు భరోసా దొరుకుతుందని ఎమ్మెల్యే అన్నారు. నేతన్నల సమస్యల పట్ల, పరిష్కార మార్గం చూపుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేద నేతన్నలకు డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి ఇతర పథకాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని, 2100మంది నేతన్నలకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా నూతనంగా నిర్మించే హాస్పిటల్లో ప్రత్యేక వైద్య సదుపాయాలు చేనేత కార్మికులకు చేస్తామని, చేనేత భీమా సదుపాయం లేని పద్మశాలీలకు లేబర్ కార్డు ద్వారా బీమా సదుపాయం కల్పిస్తామని తానే డబ్బులు చెల్లించి కార్డు అందిస్తామన్నారు. నిరుపేదలైన లెటర్ ఆఫ్ క్రెడిట్, సీఎంఆర్ఎస్ ద్వారా వైద్యానికి చేయూతనిస్తున్నామని, చేనేత పెద్ద మనిషి యేలుగం వీరస్వామి విగ్రహ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామన్నారు. మెగా టెక్స్ టైల్ పార్కులో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గతపాలకులు నేతన్నల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చెప్పట్టలేదని తాను మేయర్ అయినప్పటికీ నుండి తాను ఎల్లవేళ్ళలా నేతన్నల అభ్యున్నతికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో యేలుగం చిన్న కొమురయ్య, కొలిపాక మదనయ్య, వెంకట మళ్ళు, శ్రీనివాస్, చిన్న భద్రయ్య, కుమారస్వామి, రాజేందర్, రమేష్, రవి రాజు, సాంబయ్య, ఓం ప్రకాష్, రమేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అస్తిత్వ రక్షణకై పోరాడుదాం

నవతెలంగాణ-బయ్యారం



ఆదివాసీల అస్తిత్వ రక్షణకై పర్యావరణ జీవ వరణాల పరిరక్షణకై ఈ నెల 21న విశాఖపట్నంలో జరుగు ఆదివాసీల అంతర్జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీపేట, గౌరారం, కొత్తపేట గ్రామాలలో పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆదివాసీల జిల్లా నాయకుడు చింతా వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాల ఫలితంగా ఆదివాసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బహుళజాతి సంస్థలకు ఆదివాసీ ప్రాంతాలలో ఉన్న సమస్త సంపదను కట్టబెట్టడానికి ఈ ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని దీనిలో భాగంగానే 2022 అటవీ సంరక్షణ నియమాల పేరుతో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చి దీనిద్వారా ఆదివాసీ ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయని, తమ ప్రాంతాలలోనే తమను పరాయి వారీగా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, దీనిలో భాగంగానే నేటికీ ఆదివాసీలు సేద్యం చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని,అందులో భాగంగానే లక్షలాది ఆదివాసీ కుటుంబాలను వారి ప్రాంతాల నుండి వెళ్ళగొట్టడానికి ఈ పాలకవర్గాలు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వివిధ పద్ధతిలో ఆదివాసీల పై అనేక రకాల వేధింపులు కొనసాగిస్తున్నారని, ఆదివాసీలు తమ హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా సంఘటితంగా పోరాడాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని, దీనిలో భాగంగానే విశాఖపట్నంలో జాతీయస్థాయిసదస్సును నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పడిగ సురేష్, తోటకూరి రామకృష్ణ, పోతిని రాములు, ఏరిన వెంకటమ్మ పద్మ, కుసిని వెంకన్న , ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క

నవతెలంగాణ-గూడూరు

వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ దానసరి సీతక్క అన్నారు. ఆదివారం గూడూరు మండల పరిధిలో భాగంగా వీవోఏలు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని సీతక్కకు వీవోఏలు అందజేశారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 28 రోజులుగా దీక్ష చేపడుతున్న కనీసం ప్రభుత్వం చలించకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించే దిశగా తమ వంతు కృషి చేస్తానని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సానుకూలమైన డిమాండ్లన్నీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో మైనార్టీరాష్ట్ర నాయకులు ఎస్‌కే యాకూబ్ పాషా, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనవతు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షుడు బుడిగే సతీష్, వివోఎల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నాన్నబాల పురుషోత్తం, శారద, వసంత, రాజు, పద్మ, సుగుణ, బాలు పాల్గొన్నారు.

త్వరలోనే పోడు రైతులకు హక్కు పత్రాలు పంపిణీ

నియోజకవర్గంలో 7333 ఎకరాలకు 3371 మంది గిరిజన రైతులకు

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



త్వరలోనే పోడు రైతులకు హక్కు పత్రాలను ప్రభుత్వం పంపిణీ చేయనుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని నల్లబెల్లి, ఖానాపురం, నర్సంపేట మండలాల పరిధిలో కొన్నేండ్లగా పోడు భూమిని సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేతరులకు ప్రభుత్వం హక్కులు కల్పించడానికి సమగ్ర సర్వే చేపట్టిందన్నారు. అధికారులు రూపొందించిన సర్వే నివేదిక ఆధారంగా ఎఫ్ఆర్సీ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి చట్ట ప్రకారం లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశారని తెలిపారు. చట్ట ప్రకారం తొలుత గిరిజన రైతులను లబ్ధిదారులుగా పరిగణంలోకి తీసుకొని డీఎల్సీలు తగు నివేదికను ప్రభుత్వానికి అందజేశాయన్నారు. నియోజకవర్గంలో 3371 మంది గిరిజన రైతులకు 7333 ఎకరాలలో హక్కు పత్రాలను అందిస్తున్నట్లు చెప్పారు. పరిశీలనలో ఉన్న మరో 360 మంది రైతుల దరఖాస్తులు త్వరలో పరిష్కారం కానుందని తెలిపారు. గిరిజనేతర రైతులు సాగు చేస్తున్న పోడు భూములకు హద్దులు నిర్ణయించి ఇకపై అటవీ శాఖ అధికారుల నుంచి ఇబ్బందులు ఎదురు కాకుండా తెలంగాణ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందన్నారు. బీసీ, ఎస్సీ ఇతర కులాలకు చెందిన రైతుల పోడు భూముల పై ప్రభుత్వం చట్ట పరిధిలో సాంకేతిక ఇబ్బందులు ఎదురు కాకుండా శాశ్వత పరిష్కారం చేయడానికి సంకల్పించిందన్నారు. సీఎం కేసీఆర్ హక్కుపత్రాల పంపిణీ ప్రారంభించిన తదుపరి ఈ నెల చివరి వారంలోపు గిరిజన రైతులకు అందజేస్తామన్నారు. హక్కు పత్రాల పాసు పుస్తకాలు ముద్రణ పూర్తైందని తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-సంగెం



మండలంలోని కాపులకనపర్తి గ్రామ శివారులో నెక్కొండ-వరంగల్ రహదారిలో రూ.1కోటి 50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండాకాలం ముగిసే వరకు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ఆ విధంగా పనులను నిర్వహణకు ప్రణాళికతో ముందుకెళ్లాలని గుత్తేదారులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా పాటించాలని అధికారులు ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణం పూరైతే ఈ రహదారి వెంట వున్నా గ్రామాల ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రధాన రహదారులు, గ్రామాలకు, మండలాలకు అనుసంధానంగా ఉండే రహదారులు అభివృద్ధి చెందాయని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్య నూతన ప్రవాహం అంబేద్కర్ సిద్ధాంతం

నవతెలంగాణ-రాయపర్తి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతం నిత్య నూతన ప్రవాహం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కేశవాపురం గ్రామంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకుగాను ఆదివారం సుధీర్‌రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు 20 వేల రూపాయలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేశవాపురం గ్రామంలో యువకులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దేశ భవితవ్యం కోసం కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు చిలుముల రమేష్, చిలుముల్ల కృష్ణ, తుళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని ముచింపుల గ్రామానికి చుట్టు పక్కల గ్రామాలైన రేలకుంట, బోలోనిపల్లి గ్రామాల నుండి వచ్చే రోడ్డు పనులకు అడ్డంగా ఇరువైపులా ఉండే చెట్లను తొలగించడాన్ని ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో ముచింపుల గ్రామానికి రెండు కోట్ల 70 లక్షలతో బిటీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని, త్వరలోనే ఎమ్మెల్యే శంకుస్థాపన చేయబోతున్నారని తెలిపారు. ఈ వేసవికాలం పూర్తయ్యేలోపు రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒకేసారి గ్రామానికి రెండు రోడ్లు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోట్ల సువర్ణ ఎల్లస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కక్కర్ల కృష్ణ, ధర్మారం సాంబయ్య, ఉపసర్పంచ్ పాలకుర్తి కష్ణవేణి, శ్రీను, మోహన్, సురేష్, బిక్షపతి, కుమారస్వామి పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవ పూజాలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల దన్నసరి గ్రామంలో సవర్ లచ్చమ్మ (సువర్ణలక్ష్మీ) ఆలయ ప్రారంభోత్సవ పూజలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదివారం పాల్గొన్నారు. ఆయన వెంట స్థానిక దన్నసరి గ్రామ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, కేసముద్రం మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మంకు యాకుబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, మహేష్ చారి, సూరయ్య, రమేష్, వెంకన్న, రవి, భీమా నాయక్, శ్రీకాంత్, రవి నాయక్, ప్రశాంత్ రెడ్డి, నరేష్, చంద్రయ్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేసిన హుస్సేన్ నాయక్

కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన ఎస్సీల కులదేవత సువర్ణ లక్ష్మీదేవి దేవాలయానికి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్ 15వేల రూపాయలు విరాళం అందచేశారు. రాజీవ్ నగర్ తండాలో దుర్గమ్మ దేవి ఆలయానికి 20వేల రూపాయలు విరాళాన్ని మండల అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వరచారి, వేం సంజీవరెడ్డి, వేం సందీప్‌రెడ్డి, వేం వీరారెడ్డి, మాందాటి గోపాల్‌రెడ్డి, సుంచు సూరయ్య, చింతకుంట్ల వెంకన్న, వెంకటమల్లు రాజీవ్ నగర్ తండా సర్పంచ్ రాములు, జాటోత్ నరేష్ నాయక్, జాటోత్ రవి, అనిత, లాకావత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.





బాధితుడికి జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు పరామర్శ


నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని మోత్యతండా గ్రామపంచాయతీ శివారులోని సీత్యాతండాలో మాజీ సర్పంచ్ రామావత్ హేమ్లు సోదరుడు విద్యుత్ శాక్‌కు గురై గాయపడగా ఆదివారం జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, మాజీ జెడ్పీటీసీ పంతులు పరామర్శించి ఆయనకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్‌లు విజయ్, హేమ్లా, డైరెక్టర్ లక్ష్మీ నారాయణ, ఉపసర్పంచ్ నరేష్, రాఫూర్ ఉపసర్పంచ్ దాసు, మోహన్, ద్రసూ తదితరులు పాల్గొన్నారు.







నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని మోత్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని రామావత్ రెడ్యానాయక్(ఐటీ కాంట్రాక్టుఉద్యోగి)కూతురు పెళ్ళి ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కమల, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, రామావత్ దీప్లా తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ స్మరణతో రజత కవచ మహోత్సవం

ఆటోనగర్ అభయ ఆంజనేయ స్వామికి వెండి కవచధారణ

నవతెలంగాణ-మట్టెవాడ

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నగరం మొత్తం హనుమాన్ నామస్మరణతో మారు మోగిపోయింది. హనుమాన్ జయంతి రోజున అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంఆటోనగర్‌లో స్వామివారికి రజత కవచధారణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం దేవాలయంలోని దేవత మూర్తులకు ఆలయ అర్చకులు ఓదెల అనిల్ ఆచార్య ఆధ్వర్యంలో పంచామత అభిషేక అర్చనలు నిర్వహించారు. వెండి కవచదాత చెట్టి రాజేందర్-రమ్య దంపతుల ఆధ్వర్యంలో సన్నాయి మేళాలతో స్వాముల భజన కీర్తనలతో వెండి కవచాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి అలంకరించారు. అనంతరం స్వామి వారికి కవచాలను అలంకరించి దంపతులతో కలిసి యజ్ఞాన్ని వేద మంత్ర ఉచ్చరణల మధ్య ఆలయ పురోహితులు నిర్వహించారు. అనంతరం వేడుక మహోత్సవానికి విచ్చేసిన భక్త జనులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు వెల్ది రాజేందర్, కొండేటి సురేష్, పిండి నాగరాజు, శ్రవణ్ ,రంజిత్, నారా, విక్కీ, సందీప్, వినీత్, నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమ గీతం తప్పదు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచందర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడి బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు తెలిపారు. ఆదివారం తొర్రూర్‌లో శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కేసిఆర్ నిరంకుశ పాలన, నియంత్రత్వ పాలన కొనసాగుతోంది అని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో అన్ని రకాల పనులు చేయించుకొని జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు పొంది వారిని నట్టేట ముంచేశాడు అని ఆరోపించారు. పంచాయితీ కార్యదర్శులను బెదిరింపులకు గురి చేసి వారిచేత బలవంతంగా ఉద్యమాన్ని నిర్వీర్యం చేసి సమ్మె విరమింపజేశారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల్లో ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తి ఉందని, నివురు కప్పిన కప్పిన నిప్పులా రాష్ట్రంలో పరిస్థితి నెలకొంది అని అన్నారు. బండి సంజయ్ నేతృత్వంలో బిజెపి బూత్ స్థాయిలో పటిష్టం చేయడానికి ప్లాన్ చేస్తున్నారని తెలిపారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, లేగా రాం మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా నాయకులు దొంగరి మహేందర్, పాలకుర్తి, దేవరుప్పుల మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, భాగాల నవీన్ రెడ్డి, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, ఎనగందుల శ్రవన్, చింతా స్రజన్,ముంజాల శ్రీనివాస్, రామారావు, నూకల నవీన్, శివ, సంతోష్, గణేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మండలంలోని బంజర గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని బంజర గ్రామానికి చెందిన బాధితుడు మాలోతు మల్సూర్ తెలిపిన ప్రకారం నాకు ఉన్న కాడెద్దులలో ఒకటి మేత కోసం వెళ్తున్న క్రమంలో విద్యుత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయారు. నాకున్న వ్యవసాయాన్ని దుక్కి దున్నుకోవడం కోసం ఈరోజు కాడెద్దు లేకపోవడం నేను రోడ్డు మీద పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సుమారు 70 వేల రూపాయల నష్టం వాటిల్లిందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రభుత్వం అధికారులు స్పందించి జరిగిన నష్టాన్ని ఇప్పించాలని రైతు కోరారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి



నవతెలంగాణ-నెల్లికుదురు

ఏ సమస్య అయినా ఉద్యమాలు చేపడితేనే ఆ సమస్యలు పరిష్కరించబడుతాయని వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రంలోని వీవోఏల సమ్మెకు వీవోఎల కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఒకరితోనే ఉద్యమం ప్రారంభమవుతుందని, ఆ ఉద్యమం వందల వేల మందికి చేరుతుందని,అట్టి ఉద్యమం ఉధృత రూపంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో రకాలుగా ఆందోళన కార్యక్రమాలను చేపడతారని అన్నారు. కూడా ఆదివారం రోజుకి 28 వ రోజు చేరుకున్నప్పటికీ వివోఎలు ఎన్నో రకాల నిరసన కార్యక్రమాలు తెలిపామని, మనం ఎలాంటి భయం లేకుండా ముందడుగు వేయాలని, ఐక్యమత్యంతో ఉండి మన డిమాండ్స్ అమలు అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని అన్నారు. ప్రభుత్వం అధికారులు వివోఏల గోడు పట్టించుకోని ప్రభుత్వం అధికారులు స్పందించకపోతే గ్రామస్థాయిలో మహిళా సంఘాలతో వివోఎల కుటుంబ సభ్యులు అంతరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టబోతున్నామని హెచ్చరించారు. వివోలకు ఎంతోమంది ఎన్నో సంఘాలు ఎన్నో రకాల పార్టీల నేతలు సంఘీభావం తెలిపారని అవసరమైతే వారందరినీ కలుపుకొని పోయి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని అన్నారు. ఏ ఒక్క వివోఏ భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంతో ముందుకు వెళ్లాల్సిన సమయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు, శ్రీను, ఉపేందర్, బిరు యాకయ్య శ్రీనివాస్, వీరలక్ష్మి, ఉమా, రాధిక, ఆదిలక్ష్మి, నసీహత్ బేగం, కవిత, స్వప్న, విజయలక్ష్మి, మంజుల, సరిత వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

కర్ణాటక ఫలితాలే తెలంగాణలోనూ పునరావృతమవుతాయి





టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించిందని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలోనూ ఇవే ఫలితాలు వెలువడుతాయని టీపీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక సిద్దార్థ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో పేద, ధనికుల మధ్య జరిగిన పోరాటంలో పేదవారే గెలిచారని,136 మంది ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. భారత దేశంలో రాహుల్ గాంధీ జోడోయాత్ర తర్వాత మొదటి విజయం కర్ణాటకదే అని అన్నారు. బిజెపి మతతత్వాన్ని రెచ్చగొడుతుందని, ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని అనడం, ప్రధాని హోదాలో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేయడం, బిజెపి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని, మొట్టమొదటి ఫైల్ వరంగల్ డిక్లరేషన్ పై సంతకం పెడతారని ఆయన అన్నారు. 9 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో ఉందన్నారు. అభివృద్ధి పేరిట కోట్ల రూపాయల నిధులను దోచుకున్నారన్నారు. సెక్రటేరియట్, ఔటర్ రింగ్‌రోడ్, కాళేశ్వరం ప్రాజెక్టు, రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసి, దేశ వ్యాప్త ఎన్నికలలో అయ్యే ఖర్చు తానే భరిస్తానని చెప్పడం ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతికి నిదర్శనం అన్నారు. ఇంత డబ్బు ఎక్కడి నుండి సంపాదించారని ఆయన ప్రశ్నించారు.పాలకుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. నియోజకవర్గంలో చెక్ డ్యాముల పేరిట, రోడ్ల నిర్మాణం పేరిట, తొర్రూరు మున్సిపాలిటీలో భారీ అవినీతి జరుగుతుందన్నారు. చెన్నూరు రిజర్వాయర్, ఏడునూతల రిజర్వాయర్ పనులు నేటికీ పూర్తి కాలేదన్నారు. వందల ఎకరాల భూమి కొనుగోలు మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరులో ఫైర్ స్టేషన్, సబ్ రిజిస్టర్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, వంద పడకల ఆసుపత్రి నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. పాలకుర్తి ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావును ఇంటికి పంపించడం ఖాయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడుతూ స్థానికంగా ఉన్న నాయకులకే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఓబిసి జిల్లా కార్యదర్శి నలమాస సమ్మయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు రాంపల్లి రవి, రాయిపల్లి రాజు, జాటోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136 స్థానాలో ఘన విజయం సాధించిన సందర్భంగా మండలం నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం రాత్రి బాణాసంచాలు కాలుస్తూ కేక్ కట్ చేసి బ్యాండ్ బాజాలతో ఘనంగా సంబరాలు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు భోయిని శ్రీనివాస్, లింగాలగణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బర్ల కుమార్, ఓబీసీ సెల్ జిల్లా సభ్యులు జోగురాజు కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్, వార్డు సభ్యులు గుగ్గిల యాకలక్ష్మి, అబ్బ సాయిలు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, మైల ఉప్పలయ్య, కాలి అంజయ్య, మైల అబ్బయ్య, గుగ్గిళ్ళ రామచంద్రం, గుగ్గిళ్ళ సామెల్, గైని అంజయ్య, కందగట్ల భాస్కర్, గైని చిన్న అబ్బయ్య, వడ్లకొండ సత్తయ్య, బెజ్జం సారంగం, మడిపోజు సత్తయ్య, గుగ్గిళ్ళ నాగేష్, జోగు ఆంజనేయులు, పన్నీరు నరసింహులు, ఆకుల యాకన్న, యూత్ నాయకులు ఆవుల హరీష్, జనగాం నరసింహ, తేరాల శ్రీకాంత్, కోల నవీన్, ఆకుల సాయి, గైన నవీన్, రేగు అశోక్, గైనిశ్రవణ్, వడ్లకొండ శ్రీధర్, మైల సాయి, చిర్రసందీప్,తేరాల రంజిత్, మడిపోజు సుమంత్, కట్లసాయి, గుగ్గిళ్ళ నాగరాజు, పల్నాటి మహేందర్, గుగ్గిళ్ళ సాగర్, గుగ్గిళ్ళ దయాకర్, గుగ్గిళ్ళ ఉదయ్, గుగ్గిళ్ళ శివశంకర్, బలిపెల్లి సందీప్, సాయి, అదేవిధంగా బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన యూత్ నాయకులు గొలనకొండ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌నగర్‌లో ప్రతీ కుటుంబానికి ఇంటి పట్టాలు ఇవ్వాలి

సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతపల్లి రంగయ్య

నవతెలంగాణ - మట్టెవాడ

తూర్పు నియోజకవర్గంలోని లెనిన్‌నగర వాసులకు పట్టాలు పంపిణీ చేయడం హర్షించ తగ్గ విషయం అయినప్పటికీ ప్రభుత్వం కొంతమందికి పట్టాలు ఇచ్చి కొందరికి ఆపడం బాధాకరమని వరంగల్ సీపీఎం జిల్లా కార్యదర్శి చింతామల్ల రంగయ్య అన్నారు. సీపీఎం ఏరియా కమిటీ సమావేశం స్థానిక కార్యాలయం ఆర్టిఏ ఆఫీస్ జంక్షన్‌లో ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.సాగర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య హాజరై మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లెనిన్‌నగర్ ప్రాంతంలో గుడిసె వాసులకు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టినందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన ఆయన కొంత మంది కే పట్టాలు పంపిణీ చేశారని లెనిన్‌నగర్‌లో నివసిస్తున్న ప్రజలందరికీ పట్టాలు ఏకకాలంలో ఇస్తే బాగుండును అని అన్నారు. ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే 58 జీవో ప్రకారం గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి లెనిన్‌నగర్ వాసులందరికీ పట్టాలు ఇస్తామని గతంలో చెప్పారు కానీ సుమారు 700 వందల కుటుంబాలు నివాసం ఉంటే 240 కుటుంబాలకు మాత్రమే ఇంటి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వీరిలో కూడా కొంతమంది స్థానికంగా లేనివారికి ఇంటి నిర్మాణం చేయని వారికి అక్రమ పద్ధతిలో పట్టాలు ఇచ్చినట్లు లెనిన్ నగర్‌లో చర్చ జరుగుతుందన్నారు.



ప్రభుత్వం వెంటనే మిగిలిన వారందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి స్థానిక ఎమ్మెల్యే పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.నిజమైన నివాసం ఉండే వారికి పట్టాలు ఇవ్వాలని లేని ఎడల పట్టాలు రాని పేదోలందరినీ కదిలించి ప్రభుత్వంపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏరియా కమిటీ సభ్యులు టి.రత్నం, లక్క రమేష్, మన్నూరి జ్యోతి, మాలోతు ప్రత్యూష, ధర్మారపు సాంబమూర్తి, గణపాక ఓదేలు, సింగారపు దాసు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది







నవతెలంగాణ-నెల్లికుదురు

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని పేద పండితుడు చంద్రప్రకాష్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని పాటిమీద హనుమాన్‌నగర్ తండా బ్రాహ్మణ కొత్తపల్లి మునిగల వీడు గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌నగర్ తండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు రాజన్న మండల కేంద్రంలోని ఆలయ పూజారి చంద్ర ప్రకాష్ శర్మ బొమ్మన వీరన్న సింగారపు యాకన్నలు మాట్లాడుతూ హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శుభ్రపరచుకొని కనుల విందుగా ఆ గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పాటిమీద అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆ గ్రామ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వేణుకుల వాణి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పులి రామలక్ష్మి రామచంద్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడ మహా అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చిన వల్లపు లక్ష్మి రాధాకృష్ణ దాతల సహకారంతో మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి కొంతమంది దాతలు సహకరించాలని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అదే విధంగా ఇంకా కొంతమంది దాతలు ముందుకు రావాలని కోరుకుంటున్నారు అని అన్నారు. తార్ సింగ్ బావి తండా హనుమాన్ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఆ గ్రామస్తులు గుగులోతు రాజన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లని నవీన్ రావు, ఎంపీటీసీ నల్లని శోభా పాపారావు, వల్లపు కళావతి వెంకటేశ్వర్లు, బిట్ల బుగ్గయ్య, మధ్య లింగమూర్తి, రమేష్, రామన్న ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఆంజనేయ స్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ వివేకానంద కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వానర విగ్రహానికి పూలమాలలు వేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, స్థానిక నాయకులు బాంబుల కుమార్, ధూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, వేముల నాగరాజు, క్యాతం రంజిత్, నగేష్, రవీందర్, సురేష్, భాస్కర్, సుధాకర్, మోహన్, గంగాధర్, పవన్, కిరణ్, యాదగిరి, ఆంజనేయులు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం కల్వలో...

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను కలవల గ్రామంలో భక్తాంజనేయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వామివారికి శోభాయాత్ర నిర్వహించిన అనంతరం అర్చనలు, అభిషేకాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెరటి వెంకటరమ నరసింహారెడ్డి, మూల వెంకటరెడ్డి, చింతనూరి వెంకన్న, దొనికేని నాగేశ్వరరావు, సామల దిలీప్, సామల వెంకన్న, ఆకుల సుధాకర్, శ్రీరామ్ సంతోష్, గంజి యాదవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమన్న ఆలయంలో...

నవతెలంగాణ-పాలకుర్తి

హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనకదాసుల రామచంద్ర శర్మ, ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ సూపరింటెండెట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ప్రపంచంలో వెలకట్టలేనిది తల్లి ప్రేమ

అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రపంచంలో వెలకట్టలేనిది తల్లిప్రేమ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంజి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గర్భిణీలకు న్యూట్రీషన్ ప్యాకెట్‌లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడారు. ప్రపంచంలో వెలకట్టలేనిది తల్లి ప్రేమ మాత్రమే అని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు గంజి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నవమాసాలు బిడ్డను తన గర్భంలో జాగ్రత్తగా మోసి, నొప్పులు భరించి ఆ బిడ్డను ప్రపంచానికి పరిచయం చేసే తల్లి, తన బిడ్డ కోసం ఎన్నో త్యాగాలు చేస్తుందని అమ్మను గురించి, తల్లి ప్రేమను గురించి వివరిస్తూ అలాంటి తల్లులు ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలందరికీ పోషకాలతో కూడిన ఫుడ్,ఎనర్జీ డ్రింక్స్‌ను అందజేయడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ దార్ల రాంమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలోని దేశదేశాల్ని చుట్టి, లక్షలాది మందిని కలిసినా అమ్మ వంటి అపురూప వ్యక్తి ఎక్కడా తారసపడదని అమ్మ గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఏఎన్ఎం పొన్నం కవితను ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం చేసి వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హాజరైన గర్భిణీలకు, ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు అమ్మ-నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంజి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వద్దిరాజు కిషన్,ఎంపీపీ చంద్ర మోహన్, జెడ్పిటిసి శ్రీనాథ్, మార్కెట్ చైర్మెన్ సుహాసిని-దుర్గేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ప్రవీణ్,ఎంపీటీసీ పింగిలి రజిత-శ్రీనివాస్, అయ్యగారిపల్లె సర్పంచ్ మామిడి శోభన్,తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మెన్ విజయ్, గ్రామ రైతు కో-ఆర్డినేటర్ మంగ్య నాయక్, శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు, కేసముద్రం, ఇనుగుర్తి మండల నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను సత్వరమే పూర్తి చేయాలి

తహసీల్దార్ పాల్‌సింగ్ నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

ధాన్యం కొనుగోళ్ళను సత్వరమే పూర్తి చేయాలని తహసీల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్ సూచించారు. ఆదివారం మండలంలోని చెన్నూరు, మైలారం, విసునూరు గ్రామాలను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళతో పాటు దిగుమతుల్లో వేగం పెంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు అన్నా అన్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలని అన్నారు. తేమ శాతం17కు మించరాదని, తాలు ఉండరాదని, ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలని సూచించారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, సివిల్ సప్లై డిటి గుగులోతు దేవా నాయక్, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఆదివారం సింగుడాల శ్రీను-రమల కూతురు వివాహం వారి స్వగృహంలో జరుగగా స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు హాజరై వధూవరులు విరోజ-నరేష్‌లని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, వార్డు సభ్యులు చిదురు తిరుపతి, నాగుల బాబు, పిఎసియస్ డైరెక్టర్ చిదురు కిష్టయ్య, మల్లేష్, అల్లూరి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో నాగవెల్లి వీరస్వామికి చెందిన ఇద్దరు కుమారులు చనిపోయి ఆర్థికంగా వెనకబడిపోయినాడని వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు మాజీ ఎంపీటీసీ పులి రామలక్ష్మి టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తమ సొంత డబ్బులను అందించినట్లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన ప్రజలు మృతి చెందడం బాధాకరమని అన్నారు. గ్రామంలో ఎవరు మృతి చెందిన ఆ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు అందిస్తున్నానని అన్నారు. అందులో భాగంగా ఈ కుటుంబంలో ఇద్దరు మృతి చెంది ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఉందని ఆదుకునేందుకు తన సొంత డబ్బులను 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఇస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, పోతుగంటి శ్రీను, మస్కపురి జన్నయ్య, బత్తిని అంతయ్య, పులి యాకయ్య, ఇండ్ల ఉపేందర్ మృతి చెందిన వారి తల్లి తండ్రి నాగవెల్లి సోమలక్ష్మి వీరస్వామి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై అనిల్ ను వెంటనే

విధుల్లోకి తీసుకోవాలి..

గోల్లకుర్మ జిల్లా నాయకుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎస్ఐ అనిల్ యాదవ్ ను ఎలాంటి విచారణ లేకుండా ప్రభుత్వం సస్పెన్షన్ చేయడం సరికాదని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గోల్లకుర్మ సంఘము భూపాలపల్లి జిల్లా నాయకుడు అక్కల బాపు యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జగిత్యాల రూరల్ ఎస్సైగా పనిచేస్తున్న అనిల్ ను సస్పెండ్ చేయడం బాధాకరమైన విషయమని, ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ జరిగిన విషయంపై ఎటువంటి విచారణ లేకుండానే సస్పెండ్ చేయడం అన్యాయమని, ప్రభుత్వం అట్టి సస్పెన్షన్ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే గోల్లకుర్మలంతా ఒకటై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, సస్పెన్షన్ ఎత్తేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి గోల్లకుర్మలు ఎప్పుడు సహకారం అందిస్తారని కానీ జరిగిన విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం ఏ విధమైనా ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అనిల్ సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వంపై ఏ పోరాటానికైనా గోల్లకుర్మలు సిద్ధంగా ఉంటారన్నారు.

సిద్ధరామయ్యకు

'దుద్దిళ్ల' శుభాకాంక్షలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీగా గెలుపొందడంతో బెంగుళూరులో కర్ణాటక రీజియన్ ఇన్‌ఛార్జి ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం కర్నాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో దేశంలో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇందుకు రాహుల్ చేపట్టిన జోడోయాత్ర ఎంతగానో జోస్ నింపిన ట్లుగా పేర్కొన్నారు.



కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించడంతో శనివారం రాత్రి బొమ్మపూర్ యూత్ నాయకుడు రంజిత్ ఎంపీటీసీ దుర్గయ్య ఉప సర్పంచ్ సమ్మయ్య సూరారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, గ్రామ ఎంపీటీసీ మడక తిరుమల-ప్రతాప్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎనగందుల సుందర్, గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముల్కాల శ్రీను, వార్డ్ నంబర్ ముల్కాల సాంబ శివరెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఏళ్ళంకి రవీందర్, మందపల్లి వెంకటస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్న మహేష్ రెడ్డి, రత్న రాజిరెడ్డి, పుసవెర్ల రాజేశం, కొక్కు మాధవ్, యువజన నాయకులు సాగర్, అంజి, రాజబాపు, లక్ష్మణ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

బహిరంగ సభను

విజయవంతం చేయండి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, తిరుపతి

నవతెలంగాణ-మహాదేవపూర్

రేపు (ఈ నెల 16 తేదీన)పుట్ట మధు జన్మదినం సందర్భంగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంథనిలో బీసీ రిజర్వేషన్ల పితామహుడు మాన్యశ్రీబిందేశ్వరీ ప్రసాద్ మండల్ విగ్రహా ఆవిష్కరణ బహిరంగ సభకు మహదేవపూర్ పలిమేల మండలంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ, అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని అన్నారు. బీపీ మండల్ తాను బ్రతికున్నంత కాలం బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన మహానీయుడని అలాంటి మహనీయుని విగ్రహం మన మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం సంతోషకరం అనీ అన్నారు. 40 సంవత్సరాలు పాలించిన దుద్దిల్లా కుటుంబం ఏనాడు కూడా మహానీయల విగ్రహాలు పెట్టడం, వాళ్ళ చరిత్రను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేయలేదన్నారు. మహానీయల చరిత్ర ఈ మంథని నియోజకవర్గం ప్రజలకి తెలిస్తే అత్యధికంగా ఉన్న బహుజనబిడ్డలు ఏకమై బ్రాహ్మణ కుటుంబ పాలనను అంతం చేస్తారని కుట్ర పన్ని, తన తండ్రి విగ్రహాలు పెట్టించుకున్న శ్రీధర్ బాబు ఆలోచన గొప్పదో,మహానీయల విగ్రహాలు పెట్టిన, వారి చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న పుట్ట మధు ఆలోచన గొప్పదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. అనేక మోసాలు, కుట్రలు పన్ని అధికారమే తన లక్ష్యం అనీ, ప్రజలను మభ్యపెడుతూ గెలుస్తున్న శ్రీధర్ బాబుకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌నే అధికారంలోకి వస్తుందని, ప్రజలు కాంగ్రెస్ అసత్య ఆరోపణలు నమ్మవద్దని అన్నారు. ఈ విగ్రహావిష్కరణకు బండా ప్రకాష్, సూరజ్ మండల్, కదిరి కష్ణ, బోర్లకుంట వెంకటేష్, జయరాజ్, తదితరులు హాజరావుతారని అన్నారు.

నేడు సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో, గ్రామపంచాయతీ నిర్మించిన క్రీడా ప్రాంగణంలో సోమవారం నిర్వహించనున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడలను వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని ప్రారంభించనున్నట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మండలంలోని పత్తిపాక, ప్రగతి సింగారం, పెద్దకోడపాక గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నేరేడుపల్లి, మైలారం, తహరాపూర్ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ తిరుపతిరెడ్డి కోరారు.

నడికూడ : నడికుడ మండల స్థాయిలో ఈనెల 16 నుండి 17 వరకు సీఎం కప్ క్రీడలు నిర్వహించబడతాయని నడికూడ ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ తదితర 5 ఈవెంట్స్‌లలో 15 నుండి 36 వయస్సు గల యువత మాత్రమే పాల్గొనాలని అన్నారు. క్రీడలలో పాల్గొనేవారు గ్రామ పంచాయతీలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను. ఈ క్రీడలు ఎంపీడీవో కార్యా లయం ఎదురుగా నడికూడా క్రీడా ప్రాంగణంలో ఆటల పోటీలు నిర్వహిం చబడతాయని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ఆసక్తిగల యువతీ యువకులు మీ మీ గ్రామపంచాయతీలలో, ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేసుకున్న లిస్టులు సోమవారం మధ్యాహ్నం 12.00గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు. మంగళవారం, బుధవారం క్రీడలు జరుగుతాయని గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు యువతీ యువకులు సహకరించాలని కోరారు.

పత్తి కట్టెను కాల్చొద్దు....?

వర్మీ కాంపోస్టు ఎరువుగా మార్చుకోవచ్చు

రైతులకు అవగాహన కరువు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పత్తి పంట సాగు పూర్తియిన తరువాత చేలల్లో మిగిలిపోయిన పత్తి కట్టెను రైతులు కాల్చేస్తుంటారు.ఇలా చేయడం వలన భూమికి గాని, రైతుకు గాని ఎలాంటి ఉపయోగం ఉండదు.వాస్తవానికి పత్తికట్టే ఎంతో విలువైనది.దీంతో వర్మీ కంపోస్టు తయారు చేసుకొని ఎరువుగా చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.మండలంలో ప్రతియేటా రైతులు అవగాహస లేక ఇందుకు తోడుగా మండల వ్యవసాయ అధికారులు అవగాన కల్పించకపోవడంతో మండలంలో అన్ని గ్రామాల్లో పత్తి కట్టెను కాల్చేస్తున్న పరిస్థితి.మండలం ఒక వ్యవసాయ అధికారి, తాడిచెర్ల, రుద్రారం,కొయ్యూర్,పెద్దతూ%శీ%ఞ నాలుగు సెక్టార్లలో నలుగురు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్న రైతులకు అవగాహన కల్పించకపోవడం విచారకరం.

పత్తి కట్టెతో ఎరువుల తయారిలా..

పత్తి ఏరిన తరువాత మొక్కల్ని వేర్లతో సహా పికి ఒక చోట పోగేయ్యాలి. 30-50 అడుగుల పొడవు, 3 అడుగుల వెడల్పు,3 అడుగుల ఎత్తు ఉండేలా ఇటుకలతో కుండి కట్టుకోవాలి.కుండిలా అడుగున మొరం పోసి నేలను గట్టి పరచాలి ఎండ తగలకుండా వాన పడకుండా కుండిలా మీద షెడ్డు వేసుకోవాలి.అందులో పీకిన పత్తి కట్టెను ట్రాక్టర్ సహాయంతో తొక్కించి గుంతలో వేయాలి. ఆ గుంతలో పశువుల పెడను వారం రోజులు వేయాలి.ముందుగా కుండిల్లో అడుగు వరకు పత్తి కట్టే ముక్కల్ని నింపి వాటిపై నీటిని పోయాలి.ఆ తరువాత మళ్ళీ కట్టే ముక్కల్ని నింపాలి.చివరగా కొంత నీరు కలిపి పెడను కట్టే ముక్కలపై పోయాలి.ప్రతిరోజు కుందీల్లో నింపిన కట్టేలపై అప్పుడప్పుడు కొన్ని నీళ్లు చల్లుతూ అవి తేమగా ఉండేలా చూడాలి.నీటిని మరి ఎక్కువగా పోయకుడదు.అంటే వాన పాములు తినడానికి వీలుగా మెత్తబడుతాయి.ఒక్కొక్క కుండిపై 20 కిలోల చొప్పున వాన పాములు వదలాలి.అవి కుళ్ళిన పత్తి కట్టే ముక్కల్ని తింటూ వాటిని 40-45 రోజుల్లో నాణ్యమైన వర్మీ కంపోస్టుగా మారుస్తాయి.

పోషకాల లభ్యత....

పశువుల పేడ కంటే రెట్టింపు నత్రజని 8 రేట్లు అధికంగా పోటాష్ పత్తి మోడులో ఉన్నట్లు శాస్త్రవేత్తలు పరిశోధనలో తేలింది.పత్తిలో దూది 40 శాతం దిగుబడులు వస్తే, 60 శాతం మోడులు వస్తాయి.సాధారణంగా ఎకరాకు 6 క్వింటాళ్ల వరకు పత్తి మోడులు వస్తాయి.వీటిని భూమిలో కలియ దున్నడం వలన



10 కిలోల నత్రజని, 36 కిలోల పోటాష్ భూమికి అందుతుంది. సూక్ష్మ పోషకాలైన మాంగనిస్,365 పిపిఎం, ఇనుము,2791 పిపిఎం, రాగి 27 పిపిఎం ఉన్నట్లు నిర్ధారించారు.పత్తి మోడులను కలియ దున్నడం వలన రెండో పంటకు కావాల్సిన పోటాష్ 20శాతం వరకు నత్రజనిని అందించవచ్చు.

కాల్చకుండా కూడా దున్నవచ్చును..

పత్తి మోడులను కాల్చకుండా భూమిలోనే దున్నినా ఎలాంటి ఇబ్బంది లేదు.36 బ్లెడ్లు,5 అడుగుడే రోటోవేటర్ ను 45 హెచ్ పి ట్రాక్టర్ తో పత్తి దున్నడం వలన రైతులకు చాలా లాబాలున్నాయి.వేటర్ తో పత్తి దున్నడం వల్ల భూమిలో కల్చిపోవడమే కాకుండా ఆరు వారాల వరకు భూమిలో మట్టి కూడా తలకిందులా అవుతుంది.

అకాల వర్షం... తాలు గింజలతో పంట నష్టం

నవతెలంగాణ -మహాముత్తారం

అకాల వర్షాల వలన వరి తెగుళ్ల తొ కంకులు ఎండిపోయి పంట అంతా తాలు గింజలు వచ్చి నష్టపోతున్నమని రైతు వేంకట్రాం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మహా ముత్తారం మండలం లోని ఎత్నరాం గ్రామానికి చెందిన రైతు వాంకుడోత్ వెంకట్రామ్ నాయక్ తనకు ఉన్న నాలుగు ఎకరా లలో వరి సాగు చేశాడు. పంట చేతి కీ వచ్చే వేళ వరి కంకి ఎండు తెగులుతో పంట నష్టం అయిం దన్నారు. పంట ఈనికి వచ్చిన తర్వాత గింజ తయా రు కాకుండా వంట అంత తాలు రావడంతో తీవ్రం



గా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక రానికి రూ.30వేల పైగా పెట్టుబడి పెట్టామని , 4 ఎకరాలకు మొత్తం లక్ష ఇరువై వేలు ఖర్చు అయిందని అన్నారు. వరికంకి పాలు పోసుకుని గింజ తయారయ్యి పంట కోతకు వచ్చే దశలో కంకులు ఎండి పోవడంతో వచ్చిన తెగుళ్ల ఏమిటో అర్థం కాక నష్టపోయిన వరి రైతులు వాంకుడోత్ వెంకట్రాం, రాజు నాయక్, జయపాల్ నాయక్ దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే పర్యటన చేసి పరిశీలించి తెగులు నిర్ధారణ చేసి నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

పీడిత ప్రజల పక్షపాతి బుర్ర రాములు

టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్

నవతెలంగాణ- హన్మకొండ

పీడిత ప్రజల పక్షపాతి అమరుడు బుర్ర రాములు అని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. ఆదివారం వరంగల్ చమన్ సెంటర్లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుర్ర రాములు 12వ యాది సభ జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కడారిబోగేశ్వర్ హాజరై మాట్లాడుతూ నిరంతరం విశ్వమానవ హక్కుల సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడిన వ్యక్తి బుర్ర రాములు అని, ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కులం ,మతం పేరుతో తిరోగమనం వైపు సమాజం ను తీసుకెళ్తున్నారన్నారు. అదాని, అంబానీ లాంటి



బడా కార్పోరేట్ శక్తులకు ప్రజా సంపదను ఉచితంగా దారాదత్తం చేస్తున్నట్టు తెలిపారు. నూతన విద్యా విధానం అమలులోకి తీసుకొచ్చి పేదలకు విద్య అందని ద్రాక్షలా మారుస్తోందన్నారు. వాస్తు పేరుతో అనేక నిర్మాణాలు కూలగొట్టి ప్రజా ధనం ను మంచి నీళ్ల లా విచ్చలవిడిగా ఖర్చు చేసి జీతాల చెల్లించలేని స్థాయికి చేరుకుందన్నారు. డబ్బుల తో ముడిపడి లేని సమస్యల పరిష్కారానికి నోచుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. ప్రజా ఉద్యమాలు నిర్మించకపోవటం హక్కుల నేతలు కన్నాభిరాం, బాలగోపాల్ ,రాములు సార్ లాంటి హక్కుల నేతల చూపిన మార్గంలో పయనించిడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా అధ్యక్షులు వి.సోమేశ్వర్ రావు, జిల్లా నాయకులు గుర్రాల వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ ఖిలావరంగల్ మండలశాఖ అధ్యక్షుడు బెల్లం కొండ పూర్ణ చందర్, సభ్యులు పాలకుర్తి సత్యం,ఆకుల కుమారస్వామి, స్థానిక నాయకులు, మానవ హక్కుల సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు బుర్ర రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేతాజీ డాక్టర్ పిడమర్తి రవి పుట్టినరోజు వేడుకలను మండలంలోని పసర లో మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన ఉద్యమ కెరటం అని, అదేవిదంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఉద్యమ నేత, మాదిగలందరిని ఏకం జేసి 12 శాతం రిజర్వేషన్, ఎస్సీ, వర్గీకరణ కావాలని కొట్లాతున్న గొప్ప యోధుడు అన్నారు. కేంద్ర, ప్రభుత్వం పై మాదిగల కోసం పోరాడుతున్న మహొన్నత నాయకుడు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సి. కార్పోరేషన్ చైర్మన్ గా సేవలందించారని తెలిపారు, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచుకున్నారు. జెమిని ,రాజు,మహేష్,కె.భద్రయ్య , ఉప్పలయ్య , ప్రదీప్, వెంకటయ్య, తదితరులు పాల్గొ న్నారు.

వదు వరులకు ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

హన్మకొండ కేఎల్ఎన్ గార్డెన్ లో అడ్వకేట్ కొండల్ రెడ్డి డాక్టర్ వాణి శ్రీ ల కూతురి వివాహానికి,హంటర్ రోడ్డు విష్ణు ప్రియ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి కూతురి వివాహానికి ఎమ్మెల్యే సీతక్క ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మర్యా విజయ్ కుమార్ ,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,రసూపుత్ సీతారాం నాయక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్,పాలడుగు వెంకట కష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు,గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం ఎలారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొలనుపాక రమాదేవి - శ్రీరాములు లు కుమారుడు రాహుల్ వివాహనికి,నల్లగుంట గ్రామా నికీ మాన్యం లత - సాంబశివుడు ల కుమార్తె శ్రావణి ల వివాహ మహొత్సవ కార్యక్రమానికి ఇంచర్ల సమీపం లోని ఎంఎస్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా జరిగాగ ఈ వివాహ మహొత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులైన రాహుల్ - శ్రావణి లను అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ మహొత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ వివాహ కార్యక్రమంలో వేంకట పూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెందిన అలీ మియా,బాషాబోయిన పోషాలు,బల్లురి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ

గడ్డం వివేక్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్ పూర్ మండలం బేగ్లూరు గ్రామం లోమాజీ సర్పంచ్ ఆకుల నారాయణ అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకులు లిచంద్రుపట్ల సునీల్ రెడ్డి మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు, జక్కు రాకేష్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామంలోఆదివారం ఉప సర్పంచ్ మచ్చ వెంకటేష్ నూతన గృహప్రవేశం ఆదివారం జరిగింఇ. పెద్దపల్లి జిల్లా చైర్ పర్సన్ శ్రీ పుట్ట మధుకర్ భూపాలపల్లి జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కర్రు నాగయ్య , కాళేశ్వర దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు,పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి , మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్ , బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ ఇంఛార్జి కేదారీ గీత బాయి పాల్గొన్నారు



సిద్ధరామయ్యకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో కర్ణాటక రీజియన్ ఇంచార్జి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం సిద్ధరామయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం ఐదు గంటల నుండి అభిషేకాలు హెూమం పూజారి కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహించారు. పూజా కార్యక్రమలను ఆలయ గిరిజన పూజారి బిజ్జ నాగేంద్రం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సూర్నేని విజయ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఘనంగా పూజా కార్యక్రమాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా కట్ట మీద హనుమాన్ ఆలయంలో ఆదివారం ఘనం గా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎంపీటీసీ రేవేల్లి మమతా-నాగరాజు కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెనపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి మరియు దేవస్థానం ధర్మకర్తలు కలికోట దేవేందర్ అడప సమ్మయ్య కుంభం పద్మ కామిడి రామిరెడ్డి దేవుడా శ్యాంసుందర్ డి ప్రశాంత్ రెడ్డి అర్చక-సిబ్బంది గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

ఎమ్మెల్యే అరూరి పరామర్శ

నవతెలంగాణ - ఐనవోలు

మండలం పంతినీ గ్రామానికి చెందిన ఉప్పరి సాయిబాబు ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మతి చెందగా ఆదివారం వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించి ఆర్థిక సహాయం అందశేశారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి,ఎంపిటిసి సోమేశ్వర రావు,మాజీ సర్పంచ్ సదానందం తదితరులు ఉన్నారు.

చల్లా... కానుక అందజేత

నవతెలంగాణ - నడికూడ

మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గోనెల హరిమోహన్ కుమారుని రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి చల్లా కానుకను బిఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) అందజేశారు. సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, జడ్పీటీసీ కోడెపక సుమలతకర్ణాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్లం తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్వి నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు నాగుర్ల ఆశీర్వచనాలు

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన మండల సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నందికొండ అనిత జయపాల్ రెడ్డిల కుమార్తె గీతారెడ్డి శ్రావణ్ రెడ్డి ల వివాహ మహొత్సవం, వరికోల్ గ్రామానికి చెందిన డైగ తిరుమల రవి ల కనిష్ట పుత్రుడు శ్రీనివాస్ మాన్యశ్రీతో పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ లోనీ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, డైగ రాజు, మురాల భుజంగరావు, గూడ కొమురయ్య, అల్లం రవీందర్ రెడ్డి, నవతా శివాజీ, వాంకే రాజయ్య పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా దంపతుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ - నడికూడ

నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నందికొండ జయపాల్ రెడ్డిఅనిత దంపతుల కుమార్తె గీతారెడ్డి వివాహం శ్రవణ్ రెడ్డి తో పరకాల లోని లలిత కన్వెన్షన్ హాల్ లో జరుగగా వారి వివాహ వేడుకకు హాజరు అయ్యి నూతన వధూవరులని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు పాడి కల్పన ప్రతాపరెడ్డి, నాగిరెడ్డి, సుధాటి వెంకన్న, సమన్వయ కమిటీ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు